ISSN : 0971-8729

# యోజన

మాస్క్-అప్ ఇండియా

ప్రత్యేక సంచిక

సంపుటి : 49 సంచిక : 01 అభివృద్ధి మాసపత్రిక నవంబర్, 2020



## కోవిడ్ అనంతరం ఆర్థిక వ్యవస్థ

**ప్రధాన వ్యాసం**

కోవిడ్ అనంతర అనిశ్చితిని ఎదుర్కొనేందుకు భారత్ సమాయత్తత

సంజీవ్ సన్యాల్

**విశిష్ట వ్యాసం**

భారత ద్రవ్య విధానం

మైఖేల్ డి.పాత్రా

**ప్రత్యేక వ్యాసం**

పారిశ్రామిక విధానం

ఆనంద్ సింగ్ భాల్, సుప్రియ మాలిక్

సంకల్ప్

జుతికా పతంకర్, డా॥ మనీష్ మిశ్రా

వ్యవసాయమే వెన్నెముకై నిలిచింది

డా॥ జగ్దీప్ సక్సేనా

స్వస్థలాలకు వలస కార్మికులు

డా॥ అమితా భిడే

ISSN : 0971-8729

మమ్మల్ని కలవండి : https://www.facebook.com/pages/Yojana-journal

e-mail: yojanatelugu@gmail.com e-mail: yojana.telugu@nic.in

**నవంబర్, 2020** సంపుటి : 49 సంచిక 01

# యోజన

ఆనోభద్రా క్రతవోయన్తు విశ్వతః
(ఉత్తమ భావాలు అన్నివైపుల నుండి రావాలి)

**1973 నుండి**

ముఖ్య సంపాదకులు : **ధీరజ్ సింగ్**

సీనియర్ సంపాదకులు : **పి. కృష్ణ వందన**

సంపాదకుడు : **మహమ్మద్ సిరాజుద్దీన్**

దేశం ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక సమస్యలపై విస్తృత చర్చకు యోజన ఒక వేదిక. దీనికోసం ప్రభుత్వ విధానాలపై పరిశీలనకు వ్యాసాల రూపంలో వెసులుబాటు కల్పిస్తోంది. యోజన కేవలం ప్రభుత్వ వాణిని వినిపించే బాకా కాదు. ఈ మాస పత్రిక అస్సామీ, బెంగాలీ, ఇంగ్లీష్, గుజరాతీ, హిందీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళ్, తెలుగు మరియు ఉర్దూ భాషలలో ప్రచురించబడు తున్నది.

చీఫ్ ఎడిటర్ కార్యాలయం : రూం నెంబర్-660 సూచనాభవన్; సి.జి.ఓ. కాంప్లెక్స్; లోధీ రోడ్; న్యూ ఢిల్లీ-110003. ఫోన్ : 011-24362971.
ఈ-మైల్ : yojanace@gmail.com:
వెబ్ సైట్ : www.yojana.gov.in;
www.publicationsdivision.nic.in

యోజన ఇంగ్లీష్; రూం నెంబర్ 647; సూచన భవన్; సి.జి.ఓ. కాంప్లెక్స్; లోధీ రోడ్; న్యూఢిల్లీ-110003.
సంయుక్త సంచాలకుడు (ప్రొడక్షన్) : వి.కె. మీనా

మా ప్రతినిధులు : అహ్మదాబాద్ : జాహ్నవి పటేల్; బెంగుళూరు : కె.వై. జయంతి; చెన్నై : సంజయ్ ఘోష్; గువహటి : అనుపమ దాస్; హైదరాబాద్ : పి. కృష్ణ వందన; కొల్‌కత్తా : శ్రీమతి రమా మండల్; ముంబై : ఉమేష్ సదాశివరావు ఉజ్గరె; తిరువనంతపురం : రాయ్‌చాకో; జలంధర్ : శ్రీమతి గగన్ దీప్ కౌర్ దేవగన్; భుబనేశ్వర్ : గిరీష్ చంద్ర దాస్.

**సూచన :** ఈ పత్రికలోని వివిధ వ్యాసాలలో వెలువరించిన అభిప్రాయాలు ఆయా వ్యాసకర్తలవే గానీ, ప్రభుత్వానివి కావు. వ్యాసాలలో ఉపయోగించిన ఏ దేశానికి చెందినవైనా జెండాలు, మ్యాపులు కేవలం సూచనప్రాయమేగానీ, అధికార మ్యాపులను ప్రతిఫలించవు. చట్టపరమైన సూచికలు కూడ కావు.

ఈ పత్రికలో వచ్చే ప్రకటలలోని నిజనిజాలను పాఠకులు ముందుగా నిర్ధారించుకోవలసిందిగా మనవి. వీటిలో ఏ అంశానికీ యోజన బాధ్యత వహించదు.

**చందా :**
యోజన మాసపత్రిక ఏ భాషదైనా సంవ... రూ. 230/- రెండు సంవత్సరాలకు రూ. 430/- మరియు మూడు సంవత్సరాలకు రూ. 610/- విదేశాలకైతే ఇవే చందారేట్లతో పాటు, ఇండియా పోస్టు వారు నిర్ణయించిన ఎయిర్ మెయిల్ ఛార్జీలను చెల్లిస్తే చాలు.

**నూతన చందాలు, రెన్యూవల్, ఫిర్యాదులకు సంప్రదించండి : యోజన (తెలుగు), రూం.నం. 205, సి.జి.ఓ. టవర్స్, కవాడిగూడ, హైదరాబాద్ - 80. ఫోన్ 040-29550352 లేదా**
**ఈ-మెయిల్ : yojanatelugu@gmail.com; www.pdjucir@gmail.com**

## ఈ సంచికలో...

1. కోవిడ్ అనంతర అనిశ్చితిని ఎదుర్కొనేందుకు భారత్ సమాయత్తత — 5
– సంజీవ్ సన్యాల్
2. భారత ద్రవ్య విధానం — 11
– మైఖేల్ డి.పాత్రా
3. పారిశ్రామిక విధానం — 16
– ఆనంద్ సింగ్ భాల్
4. సంకల్ప్ — 22
– జుతికా పతంకర్
5. వ్యవసాయమే వెన్నెముకై నిలిచింది — 26
– డా॥ జగ్దీప్ సక్సేనా
6. స్వస్థలాలకు వలస కార్మికులు — 31
– అమితా భిడే
7. కోవిడ్-19కి స్పందనగా ఆర్థిక చర్యలు — 35
– ఎన్.ఆర్. భానుమూర్తి
8. మహమ్మారి రోజుల్లో ఎంఎస్ఎంఇలు — 40
– కేతన్‌రెడ్డి
9. సమ్మిళిత అభివృద్ధి – ఉపాధికల్పన — 47
– డా॥ అమీయ కుమార్
10. ప్రభుత్వ – ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా నైపుణ్యాభివృద్ధి — 54
– డా॥ మనీష్ కుమార్
11. వ్యాపారం – పరిశ్రమలు మారుతున్న వైనం — 58
– మదన్ సబ్నవీస్
12. సమగ్ర వాటర్‌షెడ్ యాజమాన్య కార్యక్రమం ద్వారా వర్షాభావ ప్రాంతాలలో వలసల నివారణ — 62
– డా॥ పి.వి.ఆర్.యం.రెడ్డి
13. వలస కార్మికుల వెతలు – ప్రభుత్వం చేయూత — 69
– డా॥ కొండపల్లి పరమేశ్వరరావు
14. భారత రాజ్యాంగ దినోత్సవం – విశిష్టత — 72
– డా॥ జి.కె.డి. ప్రసాద్
15. ఆర్థికాభివృద్ధిలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల పాత్ర — 73
– డా॥ దూదేకుల పుల్లయ్య
16. జాతినుద్దేశించి ప్రధాని ప్రసంగం — 76

**పేజీల సంఖ్య : 80**

**Sales Emporia :** New Delhi: Soochna Bhawan, CGO Complex, Lodhi Road; New Delhi- 110003 (Phone No: 011-24365610). Delhi: Hall No. 196; Old Secretariat; Delhi-110 054(Phone: 01123890205). Navi Mumbai: 201, B Wing, 07th Floor, Kendriya Sadan, Belapur- 400 614 (Phone: 022-27570686). Kolkatta: 8, Esplanade East-700 069 (Phone: 033- 22486696). Chennai: 'A' Wing, Rajaji Bhawan, Basant Nagar-600 090 (Phone: 04424917673). Thiruvananthapuram: Press Road; Near Govt.Press-695 001 (Phone: 0471- 2330650). **Hyderabad: Room No. 204, Second Floor, CGO Towers, Kavadiguda-500 080 (Phone: 040-27535383).** Bengaluru: First Floor, 'F' Wing, Kendriya Sadan, Koramangala-560 034 (Phone: 080-25537244). Patna: Bihar State Co-operative Building, Asoka Rajpath-800 004 (Phone:0612-2675823). Lucknow: Hall No.1, Second Floor, Kendriya Bhawan, Sector-H, Aligunj-226 024 (Phone: 0522-2325455). Ahmadabad: 4-C, Neptune Tower, 4th Floor, Nehru Bridge Corner, Ashram Road, Ahmadabad-380 009, (Phone: 079-26588669). Guwahati; House No. 4, Pension Para Road-781 003 (Phone: 030-2665090).

# ఆర్థికాభివృద్ధి లో సూక్ష్మ, చిన్న మధ్య తరహా సంస్థల పాత్ర

డా॥ దూదేకుల పుల్లయ్య

కరోనా వైరస్ సంక్షోభంతో మన దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైంది. ఆర్థిక వ్యవస్థకు పునరుజ్జీవింపజేయడానికి కేంద్ర ప్రభుత్వం కీలక అంశాలతో రూ. 20 లక్షల కోట్ల భారీ ఆర్థిక ప్యాకేజీని ప్రకటించింది. ఈ కరోనా సంక్షోభాన్ని దీర్ఘకాలంలో ఓ అవకాశంగా మార్చుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించి, ఆర్థిక స్వావలంబన సాధనకు, లాక్ డౌన్ కారణంగా దిగజారుతున్న ఆర్థిక రంగాన్ని ఆదుకోవటానికి ఉద్దేశించిన పథకమే "ఆత్మ నిర్భర్ భారత్" (స్వయం సమృద్ధ భారత్). ఈ పథకం మన దేశ ఆర్థిక సాధికారత సాధనకు ఎంతో కీలకం.

దేశ ఆర్థిక వ్యవస్థకు అభివృద్ధికి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు అత్యంత కీలకం. ఈ రంగానికి గ్రామీణ ప్రాంతాలలో ఉజ్వల భవిష్యత్తు ఉంది, ఈ రంగం యువతకు ఉపాధి కల్పనకు బాటలు వేస్తుంది. ఈ సంస్థలు ఉపాధి కల్పించడమే కాక, ఉపాధి అందించేందుకు నూతన పారిశ్రామికవేత్తలకు కూడా చేయుత నిస్తాయి, అందుకనే కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు ఈ రంగాల మీద ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అభివృద్ధిని సాధించడానికి కృషి చేస్తున్నాయి.

*"భారతదేశంలో పేదరికం తీవ్రతను తగ్గించడానికి, దేశ వ్యాప్తంగా ఉపాధి అవకాశాలను పెంపొందించడానికి ప్రజల వినిమయ సామర్థ్యాన్ని పెంపొందించటానికి కుటీర, చిన్న తరహా పరిశ్రమలు ఎంతగానో తోడ్పడతాయి." – "మహాత్మాగాంధీ".*

1950లో ప్రభుత్వం చిన్న తరహా పరిశ్రమలు రెండు వర్గాలుగా విభజించింది. రూ. 5 లక్షల రూపాయల పెట్టుబడికి మించకుండా 50 కంటే తక్కువ శ్రామికులకు ఉపాధి కల్పించేవి ఒక వర్గం, రూ.5 లక్ష రూపాయలకు మించకుండా 100 కంటే తక్కువ శ్రామికులకు ఉపాధి కల్పించే మరొక వర్గం. కాలక్రమేణా ప్రభుత్వం ఈ నిర్వచనంలో మార్పులు తీసుకు వస్తూ సరికొత్త వర్గాలను, సరికొత్త సంస్కరణలను కూడా ప్రవేశపెట్టింది. 1997 సంవత్సరంలో "అబిద్ హుస్సేన్ కమిటీ" సలహా మేరకు చిన్నతరహా పరిశ్రమల యంత్ర పరికరాలపై పెట్టుబడుల పరిమితి రూ.3 కోట్లకు పెంచినప్పటికీ, 2000 సంవత్సరం నాటికి దాన్ని రూ.1 కోటి రూపాయలకు తగ్గించడం జరిగింది. కానీ 2005 సంవత్సరంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించే ఉద్దేశంతో ఎంపిక చేసిన అరవై తొమ్మిది రకాల చిన్న తరహా, అనుషంగిక పరిశ్రమలలో పెట్టుబడుల పరిమితి రూ. 5 కోట్ల కు పెంచడం జరిగింది. తర్వాత సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి చట్టం–2006ను చట్ట సభలు ఆమోదించడం జరిగింది. ఈ చట్టం ప్రకారం మూడంతస్తుల వ్యవస్థ ఉన్న వ్యాపార సంస్థకు చట్టబద్ధత కల్పించారు. ఈ చట్టం ప్రకారం వ్యాపార సంస్థను రెండు విధాలుగా నిర్వహించడం జరిగింది. అవి మొదటిది "వస్తువులను ఉత్పత్తి" చేసే సంస్థలు, రెండవది "సేవలు అందించే" సంస్థలు, ప్రతి వర్గంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు ఉంటాయి. వీరి ప్రతినిధులతో కూడిన చట్టపరమైన సంప్రదింపు మండలిని జాతీయ స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగింది. 2006 సంవత్సరం నుండి పరిశ్రమల్లో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల వార్షిక టర్నోవర్, "సూక్ష్మ తరగతికి" చెందిన ఉత్పత్తి సంస్థలు రూ. 25 లక్షల లోపు, సేవా సంస్థలు రూ.10 లక్ష లోపుగా, "చిన్న తరగతికి" చెందిన ఉత్పత్తి సంస్థలు రూ. 25 లక్షల రూపాయల నుండి రూ. 5 కోట్ల వరకు, సేవా సంస్థలు రూ. 10 లక్షల నుంచి రూ. 2 కోట్ల లోపుగా, మరియు మధ్య తరగతికి చెందిన ఉత్పత్తి సంస్థలు రూ. 5 కోట్ల నుంచి రూ.10 కోట్ల లోపు, సేవా సంస్థలు రూ. 2 కోట్ల నుంచి రూ. 5 కోట్ల లోపు టర్నోవర్ ఉన్న యూనిట్లుగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం మే, 2020లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఈ పథకంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా స్థాయి వ్యాపారులు, వాణిజ్య సంస్థలను ప్రోత్సహించడం కోసం నిర్వచనంలో సంస్కరణలు తీసుకువచ్చింది, ఈ మార్పు ఏమిటంటే పెట్టుబడి, వార్షిక టర్నోవర్ యొక్క ద్వంద ప్రమాణాలు ఆధారంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలను

రచయిత: అధ్యాపకులు, నలంద మహిళా డిగ్రీ కళాశాల, నంద్యాల, ఆంధ్రప్రదేశ్.
ఈ–మెయిల్: pullaiahapril20@gmail.com

| వర్గీకరణ | సూక్ష్మ పరిశ్రమలు | చిన్న పరిశ్రమలు | మధ్య పరిశ్రమలు |
|---|---|---|---|
| ఉత్పత్తి మరియు సేవా రంగాలు | రూ. 1 కోటి లోపు పెట్టుబడులు. రూ. 5 కోట్ల లోపు వార్షిక టర్నోవర్ | రూ. 10 కోట్ల లోపు పెట్టుబడులు. రూ. 50 కోట్ల లోపు రూ. 50 కోట్ల లోపు | రూ. 50 కోట్ల లోపు పెట్టుబడులు. రూ. 200 కోట్ల లోపు వార్షిక టర్నోవర్. |

ఉత్పత్తి మరియు సేవా రంగాలను విడివిడిగా వరిగణించకుండా ఒకే నిర్వచనంలో తీసుకువచ్చింది. ఈ సంస్థల పెట్టుబడి, వార్షిక టర్నోవర్ ప్రస్తుతం "సూక్ష్మ సంస్థలు"– పెట్టుబడులు రూ.1 కోటి రూపాయల లోపు, వార్షిక టర్నోవర్ రూ.5 కోట్ల లోపు. "చిన్న సంస్థలు"– పెట్టుబడులు రూ. 10 కోట్ల లోపు, వార్షిక టర్నోవర్ రూ. 50 కోట్ల లోపు మరియు "మధ్య తరహా సంస్థలు" పెట్టుబడులు రూ. 50 కోట్లు, వార్షిక టర్నోవర్ రూ. 200కోట్లకు.

పట్టిక: 1 సవరించిన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల వర్గీకరణ (పెట్టుబడులు, వార్షిక టర్నోవర్)

ఈ పరిశ్రమలను, పెట్టుబడి, వార్షిక టర్నోవర్ ఆధారంగా ఉత్పత్తి మరియు సేవా రంగాలను ఒకే నిర్వచనం లోకి తీసుకురావడం వల్ల, ఫలితంగా కొత్త వ్యవస్థాపకులు అధునాతన సాంకేతికతతో కూడిన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు స్థాపించడానికి ఎక్కువ అవకాశం ఉంది.

పరిమిత పెట్టుబడులతో స్వయం ఉపాధి కల్పించడం, ఉత్పాదనలతో దేశ ఆర్థికాభివృద్ధి లో కీలక పాత్ర పోషిస్తున్న చిన్న పరిశ్రమలకు వ్యవస్థాగత తోడ్పాటు పూర్తి సహకారం కావాలని కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా సుమారు 5 కోట్ల యువకులకు నైపుణ్య శిక్షణలను అందించారు. వ్యవస్థాపక లక్షణాలు కలిగి ఉండి, చిన్న వ్యాపారాలు ప్రారంభించాలనే తపన కలిగిన వారిని గుర్తించి, ప్రోత్సహించి వారు వ్యాపార సంస్థలు స్థాపించడానికి ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. ఈ తయారీ, సేవ పరిశ్రమలు పెద్ద పరిశ్రమకు అనుసంధానం చేసినట్లయితే పెద్దయెత్తున ఉద్యోగాలు కల్పించడంతోపాటు, ఆర్థికాభివృద్ధికి సాధ్యమవుతుంది.

ఉత్పాదక రంగానికి వరిశ్రమలే ఆయువుపట్టు, అందులోనూ స్వల్ప పెట్టుబడులతో విస్తృత ఉపాధి కల్పనకు దోహదపడగల చిన్న సంస్థల ప్రాధాన్యం ఎనలేనిది. ఈ సూక్ష్మం గ్రహించిన భారతదేశం లో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు నూతన సాంకేతికతను జోడించి, ఆర్థికాభివృద్ధిలో/సంపద సృష్టిలో కీలక భాగస్వాములుగా వాటిని తీర్చిదిద్దినది. స్థూల దేశీయోఉత్పత్తిలో దాదాపుగా 35 శాతం వాటా, ఎగుమతుల ఉత్పత్తిలో 40% వరకు వాటా కలిగి సుమారు 12 కోట్ల మందికి జీవనాధారంగా నిలుస్తున్న సంస్థల విశేష ప్రాధాన్యత కలిగి ఉన్నాయి. అటువంటి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు ఎన్నో కరోనా వైరస్ విజృంభించడంతో కుదేలై, వ్యాపారం సన్నగిల్లి, అత్యవసర పెట్టుబడులపై సరైన భరోసా కొరవడి, తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయి, పూర్తిగా మూతపడే స్థితికి, సిబ్బంది జీతాలు చెల్లించలేక తలకిందులై అనేక సమస్యలతో తల్లడిల్లుతున్నాయి. మహమ్మారి కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న రంగాల్లో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల రంగం ఒకటి. ఈ రంగంలో చాలా మంది ఉపాధి కోల్పోయారు. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) చేపట్టిన సర్వేలో ఈ రంగం స్థితిగతులను వివరించింది. కొవిడ్–19 లాక్ డౌన్ పరిణామాల నేపథ్యంలో దేశంలో నిరుద్యోగం గణనీయ స్థాయిలో పెరిగింది. మే 3 2020 నాటికి 27.11 శాతానికి, దేశంలో ఈ మహమ్మారి ప్రారంభమైన మార్చికి ముందు నిరుద్యోగం రేటు 7 శాతం, మార్చిలో 8.74 శాతం ఉండగా ఏపీలో 23.52 శాతం పెరిగింది. మార్చి నుండి మే వరకు అధికంగా ఉన్న పట్టణ ప్రాంతాల్లోని నిరుద్యోగ రేటు 29.22 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం రేటు 26.69 శాతం కాగా మొత్తం మీద నిరుద్యోగిత రేటు గణనీయంగా పెరిగిందని సిఎంఐఈ తన నివేదికలో వెల్లడించింది.

**ఆత్మ నిర్భర్ భారత్ - చేయూత**

కరోనా వైరస్ సంక్షోభంతో మన దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైంది. ఆర్థిక వ్యవస్థకు పునరుజ్జీవింపజేయడానికి కేంద్ర ప్రభుత్వం కీలక అంశాలతో రూ. 20 లక్షల కోట్ల భారీ ఆర్థిక ప్యాకేజీని ప్రకటించింది. ఈ కరోనా సంక్షోభాన్ని దీర్ఘకాలంలో ఓ అవకాశంగా మార్చుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించి, ఆర్థిక స్వావలంబన సాధనకు, లాక్ డౌన్ కారణంగా దిగజారుతున్న ఆర్థిక రంగాన్ని ఆదుకోవటానికి ఉద్దేశించిన పథకమే "ఆత్మ నిర్భర్ భారత్" (స్వయం సమృద్ధ భారత్). ఈ పథకం మన దేశ ఆర్థిక సాధికారత సాధనకు ఎంతో కీలకం. ఇది భారత స్థూల జాతీయ ఉత్పత్తిలో దాదాపు 10 శాతంతో సమానం. ఆర్థిక స్వయం సమృద్ధిని సాధిస్తూ కోట్ల మందికి జీవనోపాధి కల్పిస్తున్న సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఈ పథకంలో అత్యంత ప్రముఖ స్థానం కల్పించింది. ఈ పథకం కింద సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలకు సంబంధించిన ముఖ్యమైన అంశాలకు చోటు కల్పించారు. స్థానిక వస్తూత్పత్తులకు డిమాండ్

సృష్టించడానికి, మార్కెట్లో పోటీని తట్టుకొని నిలబడడానికి ఆర్థిక విస్తృతి ని పెంచారు.

కేంద్ర ప్రభుత్వం సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలకు ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి చేయుతనిస్తోంది. ఉత్పత్తి మరియు సేవా రంగాలకు సమానంగా ఎలాంటి 'హామీ లేకుండా' ఆర్థిక తోడ్పాటును అందించడానికి ప్రాధాన్యత నిచ్చింది. ఇందులో పొందుపరిచిన ముఖ్యమైన అంశాలు.

- ఈ ప్యాకేజీతో ఉద్యోగాలు తొలగించకుండా సుమారు 45 లక్షల సంస్థలకు వ్యాపార కార్యకలాపాలు సులభంగా ప్రారంభించడానికి మార్గం సులభతరం అవుతుంది.
- 100 శాతం ప్రభుత్వ హామీతో రుణాలు మంజూరు చేసి, వీటి కాలపరిమితి 4 సంవత్సరాల వరకు గడువు ఇస్తుంది.
- ఈ ప్యాకేజీ రూ. 25 కోట్ల పెట్టుబడులు, రూ. 100 కోట్ల వరకు ఉన్న చిన్న వ్యాపారులకు కూడా వర్తిస్తుంది.
- ఎటువంటి హామీ, హామీ రుసుం ఉండదు.
- ఈ ప్యాకేజీ నిర్వహణ మూలధనం సమస్యను పరిష్కరిస్తుంది.
- ఈ నిర్వహణ మూలధనాన్ని సమకూర్చుకోవడానికి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ అవడానికి అవకాశం కల్పించారు.
- ద్రవ్య లభ్యత సమస్యలను పరిష్కరించడానికి "ఫండ్ ఆఫ్ ఫండ్స్" ఏర్పాటు చేస్తారు. ఈ ద్రవ్య లభ్యత వల్ల కంపెనీ తమ పరిజ్ఞానాన్ని సామర్థ్యాన్ని పెంచుకోవచ్చును. అందువల్ల వాణిజ్య ప్రదర్శనలు, ట్రేడ్ ఫెయిర్స్ స్థానంలో ఈ-మార్కెట్ లింకేజ్‌ను ఈ సంస్థలకు సదుపాయం కల్పిస్తున్నాయి.
- నిరర్థక ఆస్తుల జాబితాలో, మూతపడిన పరిశ్రమలకు చేయూత ఇవ్వడానికి రూ. 20000 వేల కోట్లను ఈ ప్యాకేజీలో ప్రకటించింది. అంటే బ్యాంకు ద్వారా సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి సంస్థల ప్రమోటర్ లకు రుణం మంజూరు చేసి, ఈ రుణాలను ప్రమోటర్ల ఈక్విటీ రూపంలో పొందుపరుస్తారు.
- సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలకు రుణ మార్కెట్లు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు (నాన్-బ్యాంకింగ్) మ్యూచువల్ ఫండ్ సంస్థలకు నిధులు సేకరణకు రూ. 30 వేల కోట్లతో ప్రత్యేక ద్రవ్య లభ్యత పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

**ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం - ప్రోత్సాహకాలు**

ముఖ్యమైన ప్రాధాన్య రంగాల్లో పెట్టుబడుల సాధన లక్ష్యంగా నూతన పారిశ్రామిక విధానాన్ని ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కోవిడ్ -19 పరిస్థితుల నేపథ్యంలో మూడు సంవత్సరాల తర్వాత సమీక్షించి మార్పులు చేసుకునేందుకు వీలుగా 2020-23 వరకు అమలులో ఉండేలా ఖరారు చేసింది.

- సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు స్టాంప్ డ్యూటీ మినహాయింపు.
- ఐదు సంవత్సరాల పాటు విద్యుత్ చార్జీలను యూనిట్ కు రూపాయి రాయితీ.
- పరిశ్రమలు భరించే SGST 5 సంవత్సరాలపాటు తిరిగి చెల్లింపు.
- పెట్టుబడి లో 15% (రాయితీ గరిష్టంగా రూ. 20 లక్షలు). పెట్టుబడిపై చెల్లించే బొడ్డులో ఐదు సంవత్సరాల పాటు 3% శాతం రాయితీ.
- భూముల మార్పు ఛార్జీలలో 25% (గరిష్టంగా రూ. 10 లక్షలు) రాయితీ.
- పరిశ్రమలు కల్పించే ఉద్యోగాల సంఖ్య ఆధారంగా ఐదు సంవత్సరాలపాటు SGSTలో రాయితీ నిస్తారు. 1000 లోపు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే 50 శాతం, రెండు వేలలోపు ఉద్యోగ అవకాశాలు ఇచ్చే పరిశ్రమలకు 75% అంతకు మించి ఉద్యోగ అవకాశాలు ఇచ్చే పరిశ్రమలకు వంద శాతం రాయితీ ఇస్తారు.

**ముగింపు:**

మన దేశంలో వ్యవసాయ రంగం తర్వాత పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు లభిస్తుంది రంగంలో. ఆర్థికాభివృద్ధికి ఇది ఎంతో ఊతమిచ్చేది గానూ ఉంది. ప్రపంచంలో భారత్ సరళతరమైన వ్యాపారాలు చేయడంలో 2014 సంవత్సరంలో 142వ స్థానం ఉంటే 2019 నాటికి 63లో స్థానాన్ని చేరుకుంది. ఆర్థిక వ్యవస్థకు పునరుత్తేజం చెయ్యగల కీలక రంగాల అన్నింటికీ సమర్థ మానవ వనరుల అవసరం ఏ పాటి ఉన్నదో శాస్త్రీయంగా మదింపు వేసి, నైపుణ్య శిక్షణలో ఆయా రంగాల వారిని భాగస్వాములుగా చేసి జాతీయ వ్యూహం రూపొందించాలి. చైనా మాదిరిగా వృత్తి విద్యకు చదువులో పెద్దపీట వేసి, సీనియర్ సెకండరీ స్థాయికి వచ్చేసరికి నైపుణ్యాలు ఒంటపట్టేలా వ్యవస్థను తీర్చిదిద్దాలి. నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి ఏ జాతికైనా కలిమి, బలిమి. జాతీయ నూతన విద్యా విధానం ద్వారా నైపుణ్య కళాశాలలు, విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేసి యువతకు శిక్షణ ఇచ్చి ప్రోత్సహించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికబద్ధంగా ఒక ప్యాకేజీ అమలు చేయవలసిన అవసరం ఉంది. ఈ తరహా చర్యలు చేపడితే 2024 నాటికి లక్ష్యంగా నిర్దేశించుకున్న రూ. 5 లక్షల కోట్ల డాలర్ల జి.డి.పి స్థాయికి చేరుకోగలం. కరోనా సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకుని తయారీ, సేవా రంగాల్లో గొప్ప శక్తిగా ఆవిర్భవించిన స్వయం ఆధారిత భారత్ ను ఆవిష్కరించాలనేదే నవ భారతం ఆశయం. ■